"మధురమైన పిల్లలూ - కర్మలు చేస్తూ స్వయాన్ని ప్రేయసిగా భావిస్తూ ప్రియుడినైన నన్నొక్కరినే స్మృతి చేయండి, స్మృతితోనే మీరు పావనముగా తయారై పావన ప్రపంచములోకి వెళ్తారు"

ప్రశ్న:- మహాభారత యుద్ధము సమయములో పిల్లలైన మీకు తండ్రి నుండి ఏ ఆజ్ఞ లభించింది?

జవాబు:- పిల్లలూ, తండ్రి ఆజ్ఞ ఏమిటంటే - దేహీ-అభిమానులుగా అవ్వండి. ఇప్పుడు తండ్రిని మరియు రాజధానిని స్మృతి చేయండి అని అందరికీ సందేశాన్ని ఇవ్వండి. తమ నడవడికను సరిదిద్దుకోండి. చాలా-చాలా మధురముగా అవ్వండి. ఎవరికీ దుఃఖము ఇవ్వకండి. స్మృతిలో ఉండే అలవాటు చేసుకోండి మరియు స్వదర్శన చక్రధారులుగా అవ్వండి. అడుగులు ముందుకు వేసే పురుషార్థము చేయండి.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఒక్క తండ్రి పట్ల పూర్తి ప్రేమనుంచుకోవాలి. అందరికీ సత్యమైన మార్గాన్ని తెలియజేయాలి. వ్యాపార-వ్యవహారాలు మొదలైనవి చేసుకుంటూ తమను తాము పూర్తిగా సంభాళించుకోవాలి. ఒక్కరి స్మృతిలోనే ఉండాలి.
2. సేవ చేయాలి అని చాలా-చాలా అభిరుచి ఉండాలి. తమ నడవడికను సరిదిద్దుకోవాలి, స్వదర్శన చక్రధారులుగా అవ్వాలి.

వరదానము:- కృషి మరియు మహానతతో పాటు ఆత్మికతను అనుభవం చేయించే శక్తిశాలి సేవాధారి భవ

ఏ ఆత్మలు మీ సంపర్కములోకి వచ్చినా కానీ వారికి ఆత్మిక శక్తిని అనుభవం చేయించండి. ఎటువంటి స్థూలమైన మరియు సూక్ష్మమైన స్టేజ్‌ను తయారుచేసుకోండి అంటే, దానితో రాబోయే ఆత్మలు తమ స్వరూపాన్ని మరియు ఆత్మికతను అనుభవం చేసుకోవాలి. ఇటువంటి శక్తిశాలి సేవను చేసేందుకు సేవాధారీ పిల్లలు - వ్యర్థ సంకల్పాలు, వ్యర్థ మాటలు, వ్యర్థ కర్మల అలజడి నుండి అతీతముగా ఏకాగ్రతలో అనగా ఆత్మికతలో ఉండే వ్రతము చేపట్టాల్సి ఉంటుంది. ఈ వ్రతము ద్వారానే జ్ఞాన సూర్యుని చమత్కారాన్ని చూపించగలరు.

స్లోగన్:- బాబా మరియు సర్వుల ఆశీర్వాదాల విమానములో ఎగిరేవారే ఎగిరే యోగులు.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి</u>

అతి పాపాత్ములపై, అతి అపకారులపై, కొంగల వంటి వారిపై కూడా ద్వేషము ఉండకూడదు, అయిష్టము ఉండకూడదు, వారిని నిరాదరించకూడదు. విశ్వ కళ్యాణకారి స్థితిలో స్థితులై దయార్ద్ర హృదయులై దయా భావనను పెట్టుకుని సేవ యొక్క సంబంధముగా భావించి సేవ చేయండి, ఎంతగా హోప్‌లెస్ కేస్ లాంటివారి సేవ చేస్తారో, అంతగానే ప్రైజ్‌కు అధికారులుగా అవుతారు మరియు ప్రసిద్ధి చెందిన విశ్వ కళ్యాణకారులుగా మహిమ చేయబడతారు. పీస్ మేకర్ అనే ప్రైజ్‌ను తీసుకుంటారు.

27-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీ బుద్ధిని జ్ఞాన మంథనములో బిజీగా పెట్టుకున్నట్లయితే అన్ని చింతల నుండి దూరమైపోతారు, సంతోషము సదా నిలిచి ఉంటుంది"

ప్రశ్న:- ఎవరైతే స్వయాన్ని శివబాబా యజ్ఞ సేవకులుగా భావిస్తారో, వారి గుర్తులను వినిపించండి?

జవాబు:- శివబాబా ఈ బ్రహ్మా నోటి ద్వారా ఏదైతే చెప్తారో, దానిని వారు వెంటనే అంగీకరిస్తారు. ఏది చెప్తే, అది అంగీకరించడము - దానినే శ్రీమతము అని అంటారు. శ్రీ శ్రీ శివబాబా మతం అనుసారముగా నడుచుకున్నట్లయితేనే మీరు శ్రేష్ఠముగా తయారవుతారు. శ్రేష్ఠముగా తయారవ్వడము అనగా విజయమాలలోకి రావడము.

పాట:- ఓం నమ: శివాయ...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రి ఏ జ్ఞానాన్ని అయితే ఇస్తారో, దానినే సదా మంథనము చేయాలి. యుక్తిగా మాట్లాడాలి. చాలా ప్రేమగా అర్థం చేయించాలి.
2. తమ వద్ద ఏదైతే ఉందో, దానినంతటినీ జీవిస్తూ ఉండగానే తండ్రికి ఇచ్చి ట్రస్టీలుగా అయి ఒక్క తండ్రిని స్మృతి చేయాలి.

వరదానము:- దేహాభిమానపు నేను అనే భావనను సంపూర్ణ ఆహుతి చేసే ధారణా స్వరూప భవ

ఎప్పుడైతే సంకల్పము మరియు స్వప్నములో కూడా దేహాభిమానపు నేను అనే భావన ఉండదో, అనాది ఆత్మిక స్వరూపపు స్మృతి ఉంటుందో, బాబా-బాబా అనే అనంత నాదము వెలువడుతూ ఉంటుందో, అప్పుడు ధారణా స్వరూపులు, సత్యమైన బ్రాహ్మణులని అంటారు. నేను అనే భావనను అనగా పాత స్వభావము మరియు సంస్కారాల రూపీ సృష్టిని, ఎప్పుడైతే బ్రాహ్మణులైన మీరు ఈ మహా యజ్ఞములో స్వాహా చేస్తారో, అప్పుడు ఈ పాత సృష్టి యొక్క ఆహుతి జరుగుతుంది. కావున ఏ విధముగా యజ్ఞాన్ని రచించేందుకు మీరు నిమిత్తమయ్యారో, అదే విధముగా ఇప్పుడు అంతిమ ఆహుతి వేసి సమాప్తికి కూడా నిమిత్తమవ్వండి.

స్లోగన్:- స్వయంతో, సేవతో మరియు సర్వులతో సంతుష్టతా సర్టిఫికెట్‌ను తీసుకోవడమే సిద్ధి స్వరూపులుగా అవ్వడము.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

యోగీ జీవితము యొక్క ఉన్నతమైన గమ్యాన్ని ప్రాప్తి చేసుకునే ఆత్మ నిందను స్తుతిలోకి, నిందను మహిమలోకి, తిరస్కారాన్ని సత్కారములోకి, అవమానాన్ని స్వాభిమానములోకి, అపకారాన్ని ఉపకారములోకి పరివర్తన చేసి బాబా సమానముగా సదా విజయులుగా, అష్టరత్నాలుగా మరియు భక్తులకు ఇష్టులుగా అవ్వండి. వారు కూడా కొంచెం మారితే నేను మారుతాను అన్న భావనను పెట్టుకోకండి, ఇది తీసుకునే భావన. నేను వైబ్రేషన్లు ఇవ్వాలి, నేను దయాహృదయునిగా అవ్వాలి, నేను గుణాలు, శక్తుల సహయోగాన్ని ఇవ్వాలి, ఈ విషయములో మాస్టర్ దాతలుగా, విశాల హృదయులుగా అవ్వండి.

28-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - బాబా ఎంత దూరము నుండి మిమ్మల్ని చదివించడానికి వస్తారు, చదివించడానికి ఫీజు కూడా తీసుకోరు, మరి ఎంత ప్రేమగా చదువుకోవాలి"

ప్రశ్న:- ఆత్మిక గవర్నమెంట్ మొత్తం ప్రపంచము కోసం ఈ ఉచిత స్కూలును తెరిచింది- ఎందుకని?

జవాబు:- ఎందుకంటే అందరూ అనాథలుగా అయిపోయారు. తండ్రి అలాంటి పేద పిల్లల నుండి ఫీజు ఏమి తీసుకుంటారు. ఈ అంతిమ జన్మలో తండ్రి ఎలాంటి చదువును చదివిస్తారంటే, దాని ద్వారా మీరు విశ్వానికి యజమానులుగా అయిపోతారు. కొత్త-కొత్త పిల్లలు ఎవరైతే చదువుకోవడానికి వస్తారో, వారికి కూడా ఏ నష్టము కలగదు. వారు చివరిలో వచ్చినా కానీ కొద్దిగా కష్టపడి పాతవారి కన్నా ముందుకు వెళ్ళవచ్చు.

పాట:- మేలుకోండి ప్రేయసులారా మేలుకోండి...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. పూర్తిగా నష్టోమోహులుగా అవ్వాలి. ఒక్క శివబాబా తప్ప ఇంకెవ్వరూ లేరు, ఈ పాఠాన్ని పక్కా చేసుకోవాలి. సుపుత్రులైన పిల్లలుగా అయి తల్లి-తండ్రిని ఫాలో చేయాలి.
2. పైసా ఖర్చు లేకుండా చదువు ద్వారా 21 జన్మల కోసం రాజ్యము లభిస్తుంది కనుక చాలా తపనతో చదువు చదువుకోవాలి. స్వదర్శన చక్రధారులుగా అవ్వాలి.

వరదానము:- సదా తమ శ్రేష్ఠ భాగ్యము యొక్క నషా మరియు సంతోషములో ఉండే పదమాపదమ భాగ్యశాలి భవ

మొత్తం విశ్వములో ధర్మపితలు లేక జగద్గురువులు అని ఎవరైతే పిలవబడుతూ వచ్చారో, వారెవ్వరికీ కూడా తల్లి-తండ్రి సంబంధముతో అలౌకిక జన్మ మరియు పాలన ప్రాప్తించదు. వారు అలౌకిక తల్లి-తండ్రుల అనుభవాన్ని స్వప్నములో కూడా పొందలేరు కానీ పదమాపదమపతులైన శ్రేష్ఠ ఆత్మలైన మీరు ప్రతిరోజు తల్లి-తండ్రి నుండి లేక సర్వ సంబంధాలు కలవారి నుండి ప్రియస్మృతులను తీసుకునేందుకు పాత్రులుగా ఉన్నారు. స్వయంగా సర్వశక్తివంతుడైన తండ్రి పిల్లలైన మీకు సేవకునిగా అయి ప్రతి అడుగులోనూ తోడును నిర్వర్తిస్తారు - ఈ శ్రేష్ఠ భాగ్యము యొక్క నషాలో మరియు సంతోషములో ఉండండి.

స్లోగన్:- తనువును మరియు మనసును సదా సంతోషముగా ఉంచుకునేందుకు సంతోషముతో కూడిన సమర్థ సంకల్పాలనే చేయండి.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి</u>

బాప్‌దాదా సదా ఈ శ్రీమతాన్ని ఇస్తారు - మనసులో ప్రతి ఆత్మ పట్ల శుభభావనను మరియు శుభ కామనను పెట్టుకోండి, అపకారులపై కూడా ఉపకార వృత్తిని పెట్టుకోండి - స్వచ్ఛమైన మనసు అంటే ఇదే. స్వయం గురించి లేక ఇతరుల గురించి వ్యర్థ సంకల్పాలు వస్తున్నాయంటే అది స్వచ్ఛమైన మనసు కాదు. స్వచ్ఛమైన మనసు, శుద్ధమైన మరియు స్పష్టమైన బుద్ధి ఉండాలి, అప్పుడు డబల్ లైట్ స్థితి తయారవ్వగలదు. బాబా సమాన స్థితిని తయారుచేసుకునేందుకు ఇదే సహజ సాధనము.

29-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - పిల్లలైన మిమ్మల్ని తమతో పాటు తీసుకువెళ్ళేందుకు అనంతమైన తండ్రి వచ్చారు, అందుకే ఇప్పుడు తండ్రికి చెందినవారిగా అయ్యి వారి శ్రీమతముపై నడవండి"

ప్రశ్న:- తండ్రి తమ పిల్లల అదృష్టాన్ని ఉన్నతముగా తయారుచేయడానికి ఏ శ్రేష్ఠ మతాన్ని ఇస్తారు?

జవాబు:- మధురమైన పిల్లలూ, మృత్యువు కన్నా ముందే ఎంత వీలైతే అంత స్మృతిలో ఉండే పురుషార్థము చేయండి, దీనితోనే మీ సంపాదన జరుగుతుంది. నాకు బిడ్డగా అయి, పొరపాటున కూడా ఏ పాప కర్మ చేయకూడదు. మాయా తుఫానులు ఎన్ని వచ్చినా కానీ పతితముగా ఎప్పుడూ అవ్వకండి.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శివబాబాపై పూర్తిగా బలిహారమవ్వాలి అనగా జీవిస్తూ మరణించాలి. శ్రీమతముపై నడవాలి.
2. శివబాబాకు పిల్లలుగా అయ్యారు కనుక ఏ పాప కర్మలు చేయకూడదు. పవిత్రముగా అయి తమ కళ్యాణము చేసుకోవాలి.

వరదానము:- జ్ఞానములోని గుహ్యమైన విషయాలను విని వాటిని స్వరూపములోకి తీసుకువచ్చే జ్ఞాన స్వరూప ఆత్మా భవ

జ్ఞాన స్వరూప ఆత్మలు ప్రతి విషయము యొక్క స్వరూపాన్ని అనుభవం చేస్తారు. వినడము బాగా అనిపిస్తుంది, గుహ్యముగా కూడా అనిపిస్తుంది కానీ వినడముతో పాటు ఇముడ్చుకోవాలి అనగా స్వరూపముగా అవ్వాలి – ఈ అభ్యాసము కూడా ఉండాలి. నేను ఆత్మను, నిరాకారిని– ఇది పదే–పదే వింటూ ఉంటారు కానీ నిరాకారి స్థితి యొక్క అనుభవీలుగా అయి వినండి. ఎటువంటి పాయింటో, అటువంటి అనుభవముండాలి. దీనితో శుద్ధ సంకల్పాల ఖజానా జమా అవుతూ ఉంటుంది మరియు బుద్ధి ఇందులోనే బిజీగా ఉంటుంది, అప్పుడు వ్యర్థ సంకల్పాల నుండి సహజముగా పక్కకు వెళ్ళిపోతారు.

స్లోగన్:- జ్ఞానము మరియు అనుభవము అనే డబల్ అథారిటీ కలవారే మస్త్ ఫకీర్లు, రమతా యోగులు.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

ఏ విషయములోనైనా ఫీల్ అవ్వటము అంటే అది ఫెయిల్ అవ్వటానికి గుర్తు. ఎవరు ఎంతటి అపకారులైనా కానీ మీ దృష్టి మరియు వృత్తి ఉపకారముతో కూడినదిగా ఉండాలి. ఎంతటి అధికారులో, అంతటి నిరహంకారులుగా ఉండాలి. జ్ఞానములోకి వచ్చిన తర్వాత ఏదైతే స్వాభిమానము వస్తుందో, దానిని కూడా త్యాగము చేయాలి. ఇంతటి త్యాగముతో కూడిన వృత్తి మరియు దృష్టి ఉన్నట్లయితే స్మృతిలో బాప్‌దాదా ఉంటారు మరియు నోటి నుండి కూడా ఇవే మాటలు వెలువడతాయి.

30-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు యోగబలముతో శత్రువైన రావణుడిపై విజయం పొందాలి, మనుష్యుల నుండి దేవతలుగా తయారయ్యేందుకు దైవీ గుణాలను ధారణ చేయాలి"

ప్రశ్న:- పిల్లలందరూ తండ్రి శ్రీమతముపై ఒకే విధముగా నడవరు - ఎందుకని?

జవాబు:- ఎందుకంటే తండ్రి ఎవరు అన్నది అందరూ ఒకే విధముగా గుర్తించలేదు. ఎప్పుడైతే పూర్తిగా గుర్తిస్తారో, అప్పుడు శ్రీమతముపై నడుస్తారు. 2. మాయ శత్రువు శ్రీమతముపై నడవకుండా ఆపుచేస్తుంది, అందుకే పిల్లలు మధ్యమధ్యలో తమ మతాన్ని నడిపిస్తారు. తర్వాత అంటారు - బాబా, మాయ తుఫానులు వస్తున్నాయి, మీ స్మృతిని మర్చిపోతున్నాము. బాబా అంటారు - పిల్లలూ, మాయా రావణుడికి భయపడకండి, తీవ్రముగా పురుషార్థము చేసినట్లయితే అది అలసిపోతుంది.

పాట:- వారు మా నుండి విడిపోలేరు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. యోగయుక్తముగా ఉంటూ తమ చేతులతో భోజనాన్ని తయారుచేసుకోవాలి మరియు తినాలి. పవిత్ర ప్రపంచములోకి వెళ్ళేందుకు పవిత్రమైన భోజనాన్ని తినాలి. అందులోనే బలముంది.
2. కొత్త తనువు, మనసు, ధనములను ప్రాప్తి చేసుకునేందుకు పాతదంతా తండ్రిపై బలిహారము చేయాలి. ఈ శరీర సహితముగా తండ్రిపై పూర్తిగా బలిహారమవ్వాలి.

వరదానము:- ఏకాంతము మరియు అంతర్ముఖత యొక్క అభ్యాసము ద్వారా స్వయాన్ని అనుభవాలతో సంపన్నముగా చేసుకునే మాయాజీత్ భవ

నాలెడ్జ్‌ఫుల్‌తో పాటు పవర్‌ఫుల్‌గా అనగా అనుభవీ మూర్తులుగా అయ్యేందుకు ఏకాంతవాసులుగా మరియు అంతర్ముఖులుగా అవ్వండి. అలజడి చెందడానికి కారణము అనుభవం యొక్క లోపమే, అందుకే కేవలం అర్థం చేసుకునేవారిగా, అర్థం చేయించేవారిగా లేక మనన మూర్తులుగా అవ్వకండి, కానీ ఏకాంతవాసులుగా అయి ప్రతి పాయింటు యొక్క అనుభవీలుగా అవ్వండి, అప్పుడు ఏ రకమైన మోసము నుండైనా, దుఃఖము లేక సందేహము నుండైనా రక్షింపబడతారు. నేను ఎవరి సంతానాన్ని, ప్రాప్తి ఏమిటి - ఈ మొదటి పాఠాన్ని అనుభవం చేసినట్లయితే మాయాజీతులుగా సహజముగానే అవుతారు.

స్లోగన్:- బాధ్యతను నిర్వర్తిస్తూ డబల్ లైట్‌గా ఉండేవారే తండ్రికి సమీప రత్నాలు.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

మీ మూడు స్వరూపాలను సదా స్మృతిలో పెట్టుకోండి, ఒకటి - నేను ఉపకారిని, రెండు - నేను నిరహంకారిని మరియు మూడు - నేను అధికారిని. ఎవరు ఎంతటి అపకారులైనా కానీ మీ దృష్టి మరియు వృత్తి ఉపకారముతో కూడినదిగా ఉండాలి, ఎంతటి అధికారులో అంతగా నిరహంకారులుగా ఉండాలి. వృత్తిలో నుండి కూడా 'నేను' అన్నదానిని త్యాగము చేసినట్లయితే, స్మృతిలో ఎల్లప్పుడూ బాబా మరియు దాదా ఉన్నట్లయితే మరియు నోటి నుండి ఇవే మాటలు వస్తున్నట్లయితే, విశ్వపతిగా అయ్యి విశ్వ సేవను చెయ్యగలరు.

31-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీ వంటి సౌభాగ్యశాలురు ఇంకెవ్వరూ లేరు, ఎందుకంటే ఏ తండ్రినైతే మొత్తం ప్రపంచమంతా పిలుస్తుందో, వారు మిమ్మల్ని చదివిస్తున్నారు, మీరు వారితో మాట్లాడుతారు"

ప్రశ్న:- ఏ పిల్లలకైతే విచారసాగర మంథనం చేయడం వస్తుందో, వారి గుర్తులు ఏమిటి?

జవాబు:- వారి బుద్ధిలో రోజంతా - అందరికీ మార్గాన్ని ఎలా తెలియజేయాలి, ఎవరి కళ్యాణమునైనా ఎలా చేయాలి అన్న తపనే ఉంటుంది! వారు సేవ కోసం కొత్త-కొత్త ప్లాన్లు తయారుచేస్తూ ఉంటారు. వారి బుద్ధిలో మొత్తం జ్ఞానమంతా మెదులుతూ ఉంటుంది. వారు తమ సమయాన్ని వృధా చేసుకోరు.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఏ విషయాలైతే మనకు అవసరం లేదో, వాటిని వినడములో మరియు మాట్లాడటములో తమ సమయాన్ని వృధా చేసుకోకూడదు. ఎంత వీలైతే అంత చదువు పట్ల పూర్తి అటెన్షన్ పెట్టాలి.
2. మనల్ని చదివించేవారు ఎవరు అని సదా ఈ సంతోషములో మరియు ఉల్లాసములో ఉండాలి. పురుషార్థాన్ని ఎప్పుడూ వదలకూడదు. నోటి నుండి జ్ఞాన రత్నాలే వెలువడాలి.

వరదానము:- తెలివైనవారిగా అయ్యి మూడు రకాల సేవలను కలిపి ఒకేసారి చేసే సఫలతామూర్త భవ

వర్తమాన సమయము అనుసారముగా మనసా, వాచా మరియు కర్మణా, ఈ మూడు రకాల సేవలు కలిపి ఒకేసారి జరగాలి. వాణి మరియు కర్మతో పాటు మనసా శుభ సంకల్పాలు మరియు శ్రేష్ఠ వృత్తి ద్వారా సేవ చేస్తూ ఉండండి, అప్పుడు ఫలము ఫలీభూతమవుతుంది ఎందుకంటే వాణిలో శక్తి ఎప్పుడు వస్తుందంటే, మనసు శక్తిశాలిగా ఉన్నప్పుడు, లేకపోతే మాట్లాడే పండితునిలా అవుతారు ఎందుకంటే చిలుక వలె చదివి రిపీట్ చేస్తూ ఉంటారు. జ్ఞానీ అంటే తెలివైనవారు అంటే మూడు రకాల సేవలను కలిపి ఒకేసారి చేస్తారు మరియు సఫలతా వరదానాన్ని ప్రాప్తి చేసుకుంటారు.

స్లోగన్:- మీ ప్రతి మాట, కర్మ మరియు దృష్టితో ప్రతి ఆత్మకు శాంతిని, శక్తిని మరియు సంతోషాన్ని అనుభవం చేయించడమే మహాన్ ఆత్మల మహానత.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి</u>

ఏ విధముగా హోమియోపతి మెడిసిన్‌లో చిన్న-చిన్న మాత్రలు ఎంత పెద్ద వ్యాధినైనా అంతం చేస్తాయో, అదే విధముగా మాస్టర్ సర్వశక్తివంతులైన మీరు మీ వృత్తి మరియు దృష్టి ద్వారా ఎవరిలో ఉన్న కఠిన సంస్కారాలనే వ్యాధినైనా అంతం చేయగలరు. ఏ విధముగా ఆ మెడిసిన్ - వ్యాధిని ఎలా అంతం చేయాలి అని అనదో, అదే విధముగా పరోపకారి ఆత్మలైన మీరు మాస్టర్ జ్ఞాన సూర్యులుగా అయ్యి సర్వాత్మల పతిత సంకల్పాలను మరియు వృత్తులను భస్మము చేసే సేవ చేయండి, అపకారులకు కూడా ఉపకారము చేయండి.

01-11-26 ప్రాతఃమురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-05-03-2012 మధువనం

"ఇప్పుడు నలువైపులా దుఃఖము, అశాంతి పెరుగుతున్నాయి
అందుకే మీ విశ్వ కళ్యాణి స్వరూపాన్ని ప్రత్యక్షము చేయండి, మనసా సేవను పెంచండి,
బాబా సాంగత్యపు రంగుతో డబల్ హోలీగా అవ్వండి"

- ఈరోజు బాప్‌దాదా పిల్లల ప్రతి ఒక్కరి భాగ్య రేఖలను చూస్తున్నారు. మస్తకంలో మెరుస్తున్న సితారల రేఖను, నయనాలలో స్నేహము మరియు శక్తి యొక్క రేఖను, పెదవులపై చిరునవ్వు యొక్క రేఖను, పాదాలలో ప్రతి అడుగులో పదమాల రేఖను చూస్తున్నారు.
- స్వరాజ్య అధికారి అనగా మనసు–బుద్ధి–సంస్కారాలను తమ కంట్రోల్‌లో నడిపించేవారు. ఇప్పుడు సమయమనుసారంగా పిల్లలు ప్రతి ఒక్కరూ విశ్వ కళ్యాణి స్వరూపాన్ని ప్రత్యక్షము చెయ్యాల్సిన సమయము.
- ఇప్పుడు మనసా సేవ యొక్క అవసరము కూడా ఉంది ఎందుకంటే అన్నివైపులా ఇప్పుడు విశ్వ కళ్యాణకారులుగా అవ్వాలి, అందులో మనసా, వాచా మరియు కర్మణా అనగా నడవడిక మరియు ముఖముతో, మూడు సేవల యొక్క అవసరము ఇప్పుడు ఉంది.
- మీ అందరి రంగు బాబా సాంగత్యపు రంగు. మీరందరూ సదా ఈ కళ్యాణకారి సంగమయుగంలో సాంగత్యపు రంగులో డబుల్ పవిత్రులుగా అవుతున్నారు. మీరు భవిష్యత్తులో రాజ్యాధికారులుగా అయినప్పుడు ఆత్మ మరియు శరీరము రెండూ పవిత్రంగా ఉంటాయి.

వరదానము:- స్వయంపై బాప్‌దాదాను బలిహారము చేయించుకునే
త్యాగమూర్త, నిశ్చయబుద్ధి భవ

"తండ్రి లభించారు, సర్వస్వమూ లభించింది" అన్న ఈ నషాలో సర్వస్వాన్ని త్యాగం చేసే జ్ఞాన స్వరూపులు, నిశ్చయబుద్ధి కల పిల్లలు, ఎప్పుడైతే తండ్రి ద్వారా సంతోషాన్ని, శాంతిని, శక్తిని మరియు సుఖాన్ని అనుభూతి చేస్తారో, అప్పుడు లోకమర్యాదలను కూడా లెక్క చేయకుండా, సదా అడుగులు ముందుకు వేస్తూ ఉంటారు. వారికి ప్రపంచంలోనిదంతా తుచ్ఛమైనదిగా, నిస్సారంగా అనుభవమవుతుంది. ఇటువంటి త్యాగమూర్తులు, నిశ్చయబుద్ధి కల పిల్లలపై బాప్‌దాదా తమ సర్వ సంపద సహితంగా బలిహారమవుతారు. ఏ విధంగానైతే పిల్లలు సంకల్పం చేస్తారో – బాబా, మేము మీ వారము అని, అదే విధంగా బాబా కూడా– తండ్రికి చెందినదంతా మీదే అని అంటారు.

స్లోగన్:- ఎవరైతే తమ ప్రతి సంకల్పము మరియు కర్మ ద్వారా
తండ్రి స్నేహము యొక్క వైబ్రేషన్లను వ్యాపింపజేస్తారో, వారే సహజయోగులు.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>బ్రహ్మాబాబా సమానంగా సంపన్న మరియు సంపూర్ణ స్థితిని అనుభవము చేయండి</u>

బ్రాహ్మణాత్మలైన మీరందరూ జన్మిస్తూనే – నేను బాబా సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వాలి అన్న వ్రతాన్ని చేపట్టారు. ఏ విధంగా మీరందరూ ఎవరైడీ అన్న మాటను అంటూ ఉంటారో, అదే విధంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వటంలో ఎవరైడీగా అవ్వండి, ఇందులో నిర్లక్ష్యము రాకూడదు.